


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

సెప్టెంబర్ 11-17, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 30 | పేజీలు : 10


# సాహిత్యం మానసిక వికాశానికి దోహదపడుతుంది



**తెలుగు అకాడమి చైర్‌పర్సన్ ఎన్ లక్ష్మీ పార్వతి**

**ఏయూలో అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని సత్కరించిన లక్ష్మీపార్వతి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర తెలుగు అకాడమి చైర్‌పర్సన్ ఎన్.లక్ష్మీపార్వతి సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సాహిత్యం మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. జ్ఞానాన్ని, హితాన్ని అందించే శక్తి సాహిత్యానికి ఉందన్నారు. ఏయూలో విరివిగా సాహిత్య కార్యాక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్ తరాలకు మంచిని పంచే విధంగా కృషిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలను తాను సామాజిక మాధ్యమాలలో తెలుసుకుంటున్నానన్నారు. సంస్కారవంతమైన యువతను తయారు చేసే దిశగా ఏయూ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారం, సూచనలతో విశ్వవిద్యాలయం ప్రగతికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నామన్నారు. ఏయూ అభివృద్ధికి మంచి సూచనలు ఇవ్వాలన్నారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ప్రసాద రెడ్డిని తెలుగు అకాడమి చైర్‌పర్సన్ లక్ష్మీ పార్వతి సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.




# ఐఓసిఎల్‌తో ఏయూ అవగాహన ఒప్పందం

**ఏయూ విద్యార్థులకు పిహెచ్‌డి రీసెర్చ్ ఫెలోషిప్‌లు అందించనున్న ఐఓసిఎల్**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్చున్ 500 కంపెనీలలో ఒకటైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. దేశరాజధాని న్యూ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐఓసిఎల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్.వి రామకుమార్‌లు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ డిపిఐఐటి-ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఐఓసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్ కపూర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.విద్య, పరిశోధన రంగాలలో ప్రోత్సాహం అందించే విధంగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. సిఎస్ఐఆర్, యూజీసీ-జెఆర్ఎఫ్-నెట్, గేట్‌లో అర్హత సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు పిహెచ్‌డి, ఎంటెక్ పూర్తిచేసే ప్రక్రియలో భాగంగా తమ ప్రాజెక్టు వర్క్, పరిశోధనలు ఐఓసిఎల్‌తో చేసే అవకాశం కల్పిస్తారు. అవసరాలకు అనుగుణంగా వీరు ఏయూలో, ఐఓసిఎల్‌లో సంయుక్తంగా పనిచేసే వెలుసుబాటు అందిస్తారు. వీరికి ఫెలోషిప్‌లను సైతం అందించడం జరుగుతుంది. ఐఓసిఎల్ డైరెక్టర్ ఎస్ఎస్వి రామకుమార్ మాట్లాడుతూ ఇంధన రంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను పరిష్కారం చూపే దిశగా ఆచార్యులు, పరిశోధకులు పరిశోధనలు జరపాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రత్యేకంగా ఇంధన రంగ సమస్యలకు పరిష్కారాలు చూపే దిశగా మల్టీ డిసిప్లీనరీ రీసెర్చ్ నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత కలిగిన ఐఓసిఎల్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకోవడం,ఏయూ విద్యార్థులకు పరిశోధన, ఫెలోషిప్‌లు అందించే అవకాశాన్ని కల్పించడం పట్ల ఐఓసిఎల్ అధికారులకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభావంతులైన యువతను ప్రోత్సహించడంలో ముందుంటున్న ఐఓసిఎల్‌తో తమ అనుబంధం దీర్ఘకాలం కొనసాగాలని, సమాజ ఉపయుక్తంగా, పరిశ్రమల అవసరాలు తీర్చే వైవిధ్య పరిశోధన కేంద్రంగా ఏయూను నిలుపుతామని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పరిశ్రమల అవసరాలను అవసరమైన విలువైన మానవ వనరులను తీర్చిదిద్దే బాధ్యతను ఏయూ సమర్ధశంతంగా నిర్వహిస్తోందన్నారు.

# ఏయూకు రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ అవార్డులు

**24న మచిలీపట్నంలో ప్రధానం చేయనున్న రాష్ట్ర ఎన్ఎస్ఎస్ విభాగం**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకానికి రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు లభించాయి. 2019 -20 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డాక్టర్ ఎస్.హరనాథ్, ప్రోగ్రాం అధికారుల విభాగంలో సెయింట్ జోసఫ్ కళాశాల పిఓ డాక్టర్ కె.మానిక్య కుమారిలు, వలంటీర్ల విభాగంలో రాజమండ్రి గైట్ ఫార్మ శీ కళాశాల నుంచి సి.హెచ్ శివ శంకర్, కె.నిర్మల హైమలు అవార్డులకు ఎంపికయ్యారు. 2021-22 సంవత్సరాలనికి పోగ్రాం అధికారుల విభాగంలో విజయనగరం ఎం.ఆర్ కళాశాల పిఓ జి.చంద్ర శేఖర్, డాక్టర్ వి.ఎస్ కృష్ణా కళాశాల పిఓ డాక్టర్ వి.రత్న భారతి, వలంటీర్ల విభాగంలో బి.ఏంజిలీనా భాస్కర్‌లు అవార్డులకు ఎంపికయ్యారు. ఈ నెల 24న మచిలీపట్నంలో జరిగే కార్యక్రమంలో వీరికి అవార్డులను బహూకరిస్తారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను రాష్ట్ర ఎన్ఎస్ఎస్ శాఖ జారీ చేసింది.

# ఏయూలో ఫుడ్ సైన్స్, టెక్నాలజీలో ఇంటిగ్రేటెడ్ కోర్సు

**ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు సెప్టెంబర్ 24 వరకూ దరఖాస్తులకు గడువు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి ఫుడ్‌సైన్స్, టెక్నాలజీ ఇంటిగ్రేటెడ్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. ఐదేళ్ల కాల వ్యవధితో నూతన విద్యా విధానం 2020లో సూచించిన విధంగా మల్టీ ఎంట్రీ, మల్టి ఎగ్జిట్ విధానంలో కోర్సును నిర్వహిస్తామన్నారు. ఇంటర్‌మీడియట్ విద్యార్హతతో కోర్సులో ప్రవేశం కల్పించడం



జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేదీలోగా ఆసక్తి కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ఐదేళ్ల సమీకృత కోర్సు....**

విద్యార్థికి పూర్తి స్వేచ్ఛను అందించే విధంగా ఈ కోర్సును రూపకల్పన చేసారు. ఐదేళ్ల కాలవ్యవధి కలిగిన ఈ కోర్సులో ఇంటర్‌లో 50 శాతం మార్కులు

తరువాయి 2 లో

# కో-ఆపరేటివ్ సొసైటీ తొలి మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎ.పల్లవికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందనలు



ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల లో డైరెక్టర్‌గా డాక్టర్ ఎ. పల్లవి ఎన్నియ్యారు. అనంతరం ఏయూ కో-ఆపరేటివ్ సొసైటీ చరిత్రలో తొలసారిగా ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం పట్ల ఏయూ వీసీ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో డాక్టర్ పల్లవికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ పల్లవి వైస్ ఛాన్సలర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఏయూలో రక్తదాన శిబిరం నిర్వహణ

వార్త 2 లో



### చిత్తశుద్ధి, అంకిత భావం

# విజయానికి సోపానం

**ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు చిత్తశుద్ధి, అంకిత భావంతో పని చెయ్యాలని, సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని ఆంధ్రా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ఏయూ ఎన్ఎస్ఎస్ సెమినార్ హాల్‌లో ఇ.టి.ఇ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రోగ్రాం అధికారుల శిక్షణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ సేవా పథకం జయాపజయాలు ప్రోగ్రాం అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటాయన్నారు. శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను అధికారులు అమలులో పెట్టాలని, వలంటీర్ల వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని అన్నారు. సామాజిక సేవకు ఎంతో ప్రాధాన్యత ఉండడం వల్లనే ప్రస్తుతం కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రాజెక్టును, ఇంటర్న్‌షిప్‌ను డిగ్రీ స్థాయిలో ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు.

సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి డాక్టర్ పి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువతను నాయకులుగా తయారు చెయ్యడమే జాతీయ సేవా పథకం ఉద్దేశమన్నారు. జాతీయ సేవా పథక కార్యక్రమాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉందని ప్రశంసించారు. శిక్షణ పొందిన అధికారులే జాతీయ స్థాయి కార్యక్రమాలలో పాల్గొనడానికి, అవార్డులు పొందడానిఇ అర్హులని, అందుకు ప్రొగ్రాం అధికారులతా శిక్షణ పొందాలని చెప్పారు.


కార్యక్రమానికి జాతీయ సేవా పథకం ఇ.టి.ఐ సమన్వయకర్త డాక్టర్ పి. రామచంద్రరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం దేశంలో ఏర్పడిన నాటి నుండి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చురుకైన పాత్ర వహిస్తోందని, జాతీయ స్థాయిలో వలంటీర్లు ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.

సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్లాయం విశ్రాంత ఆచార్యులు, జాతీయ సేవా పథకం మాజీ సమన్వయ కర్త ఆచార్య పి.ఎస్.దీక్షిత్, ప్రస్తుత జాతీయ సేవా పథకం ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో వివిధ విశ్వ విద్యాలయాల నుండి 35 మంది ప్రోగ్రాం అధికారులు శిక్షణలో పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం జాతీయ సేవా పథకం తత్వంపై లక్ష్యాలపై ఆచార్య పి.ఎస్. దీక్షిత్ వలంటీర్లకు, జాతీయ సేవా పథకం అందించే సౌకర్యాలపై డాక్టర్ పి.అశోక్‌రెడ్డి ప్రత్యేక ప్రసంగాలు చేశారు.

### రిజిస్ట్రార్ ఆఫ్ ది ఇయర్ - 2022 గ్రహీత ఆచార్య కృష్ణమోహన్‌కు

## ఏయూ మానవత సంస్థ ప్రతినిధుల అభినందనలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్‌కు రిజిస్ట్రార్ ఆఫ్ ద ఇయర్ -2022కు ఎంపికైన సందర్భంగా ఏయూ మానవత సంస్థ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.పరమేశ్వరరావు, డాక్టర్ పల్లవి, ప్రొఫెసర్ ఆర్. సుదర్శనరావు, ప్రొఫెసర్ టి.వి. కృష్ణ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రామకృష్ణ, సురేష్‌రెడ్డి, ప్రొఫెసర్ నానాజి, ప్రొఫెసర్ ఎన్.ఎ.డి.పాల్, డాక్టర్ హర్‌నాథ్, ప్రొఫెసర్ రామచంద్రావు తదితరులు అభినందినలు తెలిపారు.

## ఏయూలో ఫుడ్ సైన్స్, టెక్నాలజీలో ఇంటిగ్రేటెడ్ కోర్సు

▶▶ మొదటి పేజీ తరువాయి

కలిగిన వారికి ప్రవేశం కల్పిస్తారు. రిజర్వేషన్ విభాగాలకు 5 శాతం మార్కుల్లో సడలింపు ఇస్తారు.

కోర్సులో మొదటి సంవత్సరం పూర్తిచేసిన వారికి సర్టిఫికేట్, రెండు సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఫుడ్ సైన్స్, టెక్నాలజీలో డిప్లమో అందిస్తారు. మూడు సంవత్సరాలు కోర్సును పూర్తిచేస్తే డిగ్రీ, నాల్గవ సంవత్సరం పూర్తిచేస్తే బిఎస్సీ(హానర్స్), ఐదు సంవత్సరాలు పూర్తిచేస్తే ఎమ్మెస్సీ డిగ్రీలను అందిస్తారు. విద్యార్థి తన ఆసక్తికి అనుగుణంగా కోర్సును పూర్తిచేసి, ఎంటర్‌ప్యూనర్‌గా వెళ్లడానికి అవకాశం ఉండే విధంగా కోర్సును తీర్చిదిద్దారు.

### 40 మందికి ప్రవేశం కల్పిస్తారు...

కోర్సులో తొలిబ్యాచ్‌లో 40 మందికి ప్రవేశం కల్పిస్తారు. ఇడబ్ల్యూఎస్ విభాగంలో మరో 4గురికి ప్రవేశం ఉంటుంది. సెల్ఫ్ సపోర్ట్ విధానంలో నిర్వహిస్తున్న ఈ కోర్సుకు ఏడాదికి ఫీజుగా రూ 65 వేలు నిర్ణయించారు. ప్రవేశాల కల్పనలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా ఫుడ్, న్యూట్రిషన్, డైటిక్స్‌లో పీజీ కోర్సును అందిస్తోంది. ఏయూలో ఏర్పాటు అవుతున్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబరేటరీ, ఫుడ్ రీసెర్చ్ సెంటర్, ఇంక్యుబేషన్ సెంటర్‌లలో విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ, తర్ఫీదును అందిస్తారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం డిఆర్‌డిఓకు చెందిన డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ లాబరేటరీ (డిఎఫ్ఆర్ఎల్)తో ఇప్పటికే అవగాహన ఒప్పందం చేసుకుంది. రూసా పథకంలో భాగంగా భారీ స్థాయిలో ఫుట్ టెస్టింగ్, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంకి చెందిన ఏపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ రూ 5 కోట్లు ఏయూకు మంజూరు చేసింది. ఏయూలో అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భారీ స్థాయిలో ఏర్పాటవుతున్న మౌళిక వసతులు విద్యార్థులకు ప్రత్యక్ష, ప్రయోగ జ్ఞానాన్ని అందిస్తూ ఈ రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఉపకరిస్తాయి.

కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఫుడ్ ప్రోసెసింగ్, ప్యాకింగ్, రీసెర్చ్ సెంటర్‌లు, ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు తదితర సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఫుడ్ సైంటిస్ట్‌లుగా, ఫుడ్ ప్రోసెసింగ్ ఆఫీసర్, నిపుణులుగా, క్వాలిటీ కంట్రోలర్, ప్రోసెసింగ్ టెక్నీషియన్, రెగ్యులేటరీ ఇనస్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌గా, ల్యాబ్ టెక్నీషిన్‌గా, సొంతంగా వ్యాపార సంస్థను స్థాపించే స్థాయికి ఎదగడం సాధ్యపడుతుంది. ఇటీవల కాలంలో ఫుడ్ ప్రోసెసింగ్, టెక్నాలజీ రంగంలో దేశీయంగా విస్తరిస్తోంది. ఈ రంగంలో అవసరమైన నిపుణులను అందించే విధంగా ఈ కోర్సు నిర్వహణ జరుగుతోంది.

## ఏయూలో రక్తదాన శిబిరం నిర్వహణ



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శనివారం ఉదయం రక్తదాన శిబిరం నిర్వహించారు. అఖిల భారతీయ తీంప్రాంత యువక్ పరిషత్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఏయూ వైద్య శాలలో జరిగిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పి.రామచంద్రరావు, డాక్టర్ ఎస్.హరనాథ్, డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# ఉన్నత ప్రతిభకు ఏయూ కారణం

**దాసరి రాధేశ్యామ్, రిటైర్డ్ నేవీ చీఫ్ ఇంజనీర్, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత**



**దాసరి రాధేశ్యామ్, రిటైర్డ్ నేవీ చీఫ్ ఇంజనీర్**

ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చదవడం ఒక అదృష్టం. ఉన్నత ప్రతిభ సాధించడానికి వర్సిటీయే కారణం సీనియర్ నేవీ చీఫ్ ఇంజీనిర్ దాసరి రాధేశ్యామ్

ఆంధ్ర విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థి దాసరి రాధే శ్యామ్ బి.ఇ మెకానికల్ ఇంజనీరింగ్ 1962-67 బ్యాచ్‌లో ఇంజనీరింగ్ చదివారు. ఎంటెక్ ఐఐటీ ఢిల్లీలో డిజైన్ ఇంజనీరింగ్ 1971-73లో చదివారు. ఆయన ఇండియన్ నేవీ ఉద్యోగి గా ఆయన కెరీర్ ప్రారంభించారు. ఇండియన్ నేవీ అనేది భారత సాయుధ దళాల నావికాదళ శాఖ, ప్రాథమిక లక్ష్యం దేశం యొక్క సముద్ర సరిహద్దులను రక్షించడం యూనియన్ యొక్క ఇతర సాయుధ దళాలతో కలసి, యుద్ధం, శాంతి, రెండింటిలోనూ భారత దేశ భూభాగం, సముద్ర ప్రయోజనాలను కాపడాడం, దురాక్రమణలను నిరోధించడం, ఉమ్మడి వ్యాయామాలు, సద్భావన సందర్శనలు, విపత్తుల సహాయంతో సహా మానవతా మిషన్‌ల ద్వారా భారత నౌకాదళం, దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను ప్రోత్సహిస్తోంది. ఇలాంటి సంస్థలో తాను ఉద్యోగం చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఇండియన్ నేవీ కెరీర్ నుండి ఆగస్టు 1966లో మెకానికల్ యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్ కింద ఇండియన్ నేవీ కమిషన్, మెరైన్ ఇంజనీరింగ్ ఆఫీసర్‌గా ఉదయగిరి, కురుహార్, కిర్పాన్ వంటి యుద్ధ నౌకలలో ఇంజనీరింగ్ అధికారిగా పనిచేశారు.

ఐఎన్ఎస్ విక్రాంత్ ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్, చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు.

ముంబయ్ నేవల్ డాక్‌యార్డ్‌లో జనరల్ మేనేజర్‌గాను, కోలకత్త గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్‌లో డిజైన్ జనరల్‌మేనేజర్‌గాను, సికింద్రాబాద్‌లో డిఫెన్స్, మిషనరీ డిజైన్ ఎస్టాబ్లిష్‌మెంట్ జాయింట్ డైరెక్టర్‌గానూ ఎంతో ప్రతిభావంతంగా పనిచేసి, మంచి పేరు తెచ్చుకొని ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఈ నేపథ్యంలో రాధేశ్యామ్‌కు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అతి విశిష్ట సేవా పథకాన్ని అందుకున్నారు.

విధినిర్వహణలో నాణ్యత, నిబద్ధత, ఉన్నతాధికారుల ప్రశంశల కారణంగా ఈ అవార్డు లభించిందని రాధేశ్యామ్ తెలిపారు. కమోడోర్ హెూదాలో తాను పదవీ విరమణ చేసినట్లు తెలిపారు.

### క్రీడల్లోనూ ప్రతిభ

ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ కనబరచి, క్రికెట్ జట్టులో కీలక వ్యక్తిగా రాధేశ్యామ్ గుర్తింపు పొందారు. అలాగే ఐఐటీ ఢిల్లీలో జరిగిన టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొని విశేషమైన ప్రతిభ కనబరిచారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ తో కలసి వర్సిటీకి సహకారం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని రాధేశ్యామ్ తెలిపారు.

# ఇంజనీర్ల కృషితో ఎన్నో అద్భుతాలు








**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ప్రపంచంలో ఇంజనీర్లు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని నౌకాశ్రయం ఛైర్మన్ కె.రామమోహన్‌రావు పేర్కొన్నారు. ఇంజనీర్స్‌డే సందర్భంగా సెప్టెంబర్ 15న సంస్థ సాంబమూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ సమాచారం కావాలన్నా, క్షణాల్లో లభ్యమయ్యే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందంటే ఇంజినీర్ల మేధో సంపత్తే కారణమన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలకు విశ్వవిద్యాలయాలకు మధ్య భాగస్వామ్యం గణనీయంగా పెరిగితే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. నౌకాశ్రయంలో చీఫ్ ఇంజినీర్లుగా విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన అన్సారి, లక్ష్మీపతి, ఎస్.వి.ఎల్.ఎన్.శాస్త్రి, ఎన్ రామచంద్ర రావులను నౌకాశ్రయ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. స్మార్ట్ నౌకాశ్రయ మిషన్ కారణంగా ఒనగూరే ప్రయోజనాలు, వాటికి ఎదురవుతున్న సవాళ్లపై కార్యశాలను నిర్వహించారు. నౌకాశ్రయ డిప్యూటీ ఛైర్మన్ దుర్గేశ్‌కుమార్ దుబే, గీతం విశ్వవిద్యాలయం ఆచార్యులు నౌకాశ్రాయ విభాగాధిపతులు, పలువురు ఉద్యోగులు, పాల్గొన్నారు. కొందరు విద్యార్థులకు నౌకాశ్రాయాన్ని చూసే అవకాశం కల్పించారు.

# సివిల్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ సింపోజియమ్ -2022



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** 55 వ ఇంజనీర్స్ డే సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ రెండు రోజుల క్రియేటివ్ సివిల్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ సింపోజియం ఎసిసిఇఎస్ఎస్ -2022 సెప్టెంబర్ 17న ముగిసింది. ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, ఎసిసిఇఎస్ఎస్ -2022 కోఆర్డినేటర్లు డాక్టర్ ఐ.శివ పార్వతి, డాక్టర్ టి. ఉషా మాధురి, డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్లు. సింపోజియంలో, కింది నాలుగు నిపుణుల ఉపన్యాసాలు అందించారు.

## సింపోజియంలో ఎక్సపర్ట్ లెక్చర్

సబ్‌సీ టెక్నాలజీస్ అండ్ ఆపర్చునిటీస్ ఎర్.జె.శ్రీనివాస రాజు, మేనేజింగ్ డైరెక్టర్-జియో మెరైన్ డైనమిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం.

నిపుణుల ఉపన్యాసం వాటర్‌ప్రూఫింగ్‌లో తాజా పురోగతులకు పరిణామం మరియు వివిధ అందుబాటులో ఉన్న సిస్టమ్‌ల నుండి సరైన సిస్టమ్ స్పెసిఫికేషన్‌ను ఎంచుకోవడం మరియు ప్రవర్తన మరియు నిర్దిష్ట నిర్మాణ అంశాల అవసరాలకు అనుగుణంగా పి.చైతన్య, ప్రాంతీయ మేనేజర్, మాపీ కన్‌స్ట్రక్షన్స్ ప్రోడక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు. నిపుణుల ఉపన్యాసం బ్లెండెడ్ సిమెంట్ మరియు సస్టైనబిలిటీ బై ఎర్. బి.సునీల్ కుమార్, చెట్టినాడ్ సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం. నిపుణుల ఉపన్యాసం. కదిలే మరియు స్థిరాస్తుల వాల్యుయేషన్. డిఎవి నరసింహం, వీఆర్ డి.విశ్వనాథ్, వీఆర్ సత్యనాధ్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ వాల్యూర్స్, విశాఖపట్నం చాప్టర్. అనిట్స్, గీతమ్, యూనివర్సిటీ, జి.వి.పి రుషికొండ మరియు ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వంటి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు సుమారు 20 టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్‌లను అందించారు. జియో ఇంజనీరింగ్ మరియు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సింపోజియంలో పాల్గొన్నారు. దాదాపు 160 మంది విద్యార్థులు 40 బృందాలుగా ఏర్పడిన క్విజ్ స్క్రీనింగ్ పరీక్షకు హాజరయ్యారు.విజ్‌డవమ్, గీతం విశ్వవిద్యాలయం, అనిట్స్, ఎల్‌బి వంటి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులు. కళాశాల క్విజ్‌లో జివిపి రుషికొండ, జివిపి మధురవాడ, ఎయుసిఇ పాల్గొన్నారు. మౌఖిక క్విజ్ కోసం వ్రాత పరీక్షలో టాప్ 5 జట్లు ఎంపిక చేయబడ్డాయి. పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో సుమారు 17 జట్లు మరియు మోడల్ మేకింగ్ పోటీలో 5 జట్లు పాల్గొన్నాయి. వాలెడిక్టరీకి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వి. కృష్ణ మోహన్, రిజిస్ట్రార్ ఆంధ్రా యూనివర్సిటీ మరియు గౌరవ అతిథి ప్రొఫెసర్ పెరి. శ్రీనివాసరావు ప్రిన్సిపల్ ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్. స్వాగత కార్యక్రమంలో ప్రొఫెసర్ వి.కృష్ణ మోహన్ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు ఎంచుకున్న ఆసక్తి ఉన్న రంగాలలో ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందడంపై ఉద్ఘాటించారు, %ూఖజజు% ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పేరి శ్రీనివాసరావు ప్రసంగించారు మరియు ఎసిసిఇఎస్ఎస్ -2022లో పాల్గొన్న వారందరినీ ప్రోత్సహించారు. విజేతలకు వాలెడిక్టరీ సమయంలో ధృవపత్రాలతో పాటు నగదు బహుమతిని అందజేస్తారు. ప్రొఫెసర్ సి.ఎన్.వి. డిపార్ట్‌మెంట్ పోస్ట్ కోవిడ్ 19 నిర్వహించిన మెగా సివిల్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ సింపోజియంలో పాల్గొని, ఎసిసిఇఎస్ఎస్ -2022లో అందించిన అనుకూలమైన వాతావరణాన్ని ఉపయోగించుకున్నందుకు సివిల్ ఇంజనీరింగ్ హెచ్‌ఓడి సత్యనారాయణరెడ్డి విద్యార్థులను అభినందించారు.

సావనీర్‌ని ప్రొ. వి. కృష్ణమోహన్ విడుదల చేశారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 300 మందికి పైగా అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఇంగ్లీషులో ఫహీమ్ రహీమికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఇంగ్లీషు విభాగంలో పరిశోధన చేసిన విదేశీ విద్యార్థి ఫహీమ్ రహీమికి పీహెచ్‌డీ అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతుల మీదుగా పీహెచ్‌డీ అవార్డును విదేశీ విద్యార్థి పహీమ్ రహీమి అందుకున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అవార్డు గ్రహీతను అభినందించారు. అలాగే సహచర విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## జువాలజీ విభాగంలో శిరీషకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్** : ఆంధ్రవిశ్వ విద్యా లయం కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నా లజీ జువాలజీ విభాగంలో పరి శోధన చేసిన ఎం. శిరీషకు పిహెచ్‌డీ అవార్డు లభించిం ది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి శిరీషకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్ అందజేసి అభినందనలు తెలిపారు.

## మెటలాజికల్‌లో ప్రకాష్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్** : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్(ఎ) మెటలాజికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన కె.ప్రకాష్‌కు పీహెచ్‌డీ అవార్డు వచ్చింది.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందనలు తెలిపారు.

# ప్రశాంతంగా ఏయూ సహకార ఎన్నికలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రా యూనివర్సిటీ ఉద్యోగుల సహకార సంఘు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సెప్టెంబర్ 13న ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకూ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. 13 డైరెక్టర్ పదవులకుగాను 34 మంది పోటీ చేశారు. ఏయూ టి.ఎల్.ఎన్ సభా హాలులో ఓటింగ్ ప్రక్రియ జరిగింది. నాన్ టీచింగ్ పానెల్, టీచింగ్ పానెల్ కు సంబంధించి ఎ, బి, సి గ్రూపుల్లో పోటీలు నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ సహా ఏయూలోని ఉద్యోగులందరూ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 1281 ఓట్లకు 1229 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 190 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

### ఏ గ్రూపు(టీచింగ్) నుండి గెలుపొందిన వారు

అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి(738), ఆచార్య జి.సుధాకర్(529), అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.మురళీ యుగంధర్(526), ఆచార్య జాలాది రవి (410), అసోసియేట్ ప్రొఫెసర్ వి. సిద్ధయ్య (366) ఓట్లు సాధించి డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

### పోలీసుల పకడ్బందీగా బందోబస్తు
### పోలీసులను అభినందించిన ఏయూ అధికారులు

### బి గ్రూపు నుండి గెలుపొందిన వారు

షేక్ ఖాదర్ బాబా (679), కె. సోమేశ్వరరావు(658), సీహెచ్ లక్ష్మణబాబు (490), డాక్టర్ జి.ఎల్.ఎస్.రవికుమార్ (467),

### సి గ్రూపు నుండి గెలుపొందిన వారు

ఎన్.వి.గిరి (751), కె. కిరణ్‌కుమార్ (659), బి. శ్రీనివాసరావు (479), డి. గోవింద (456), ఓట్లు సాధించి, డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. విజేతలకు ఎన్నికల అధికారి పి.దుర్గా ప్రసాద్ ధృవపత్రాలు అందజేసి అభినందించారు. వీరంతా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకుంటారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన పోలీసులను ఏయూ అధికారులు అభినందించారు.



**తొలి మహిళా చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎ.పల్లవి, ఇతర పాలకవర్గ సభ్యులు**

## అంతర్జాతీయ హాస్టల్‌ను పరిశీలించిన రెక్టార్ ఆచార్య కె.సమత



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ అంతర్జాతీయ మహిళా వసతి గృహాన్ని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సెప్టెంబర్ 13న సందర్శించారు. ఈ సందర్భంగా నాడు – నేడులో జరుగుతున్న అభివృద్ధి పనులు, హాస్టల్‌లో ఉన్న గదులను పరిశీలించారు. అలాగే ఫ్లోరింగ్ రిటైనింగ్ వాల్ రిపేర్లు, పరిశీలించి పలు సూచనలు చేశారు. రెక్టార్ ఆచార్య కె.సమతతో పాటు వార్డెన్ డాక్టర్ రాజమణి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పీజీ ద్వితీయ సెమిస్టర్ పరీక్షలు




ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం సోషల్ వర్క్ పోస్టు గ్రాడ్యుయేషన్ ద్వితీయ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 12న ఏయూ ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్ పరీక్షలు జరిగే తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సోషల్ వర్క్ విభాగంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం పట్ల విభాగం హెడ్ డాక్టర్ హరినాథ్‌ను అభినందించారు. ఏయూ సోషల్ వర్క్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సౌజన్య పరిశోధన పత్రానికి ప్రథమ బహుమతి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల పరిశోధక విద్యార్థిని గురుగబెల్లి సౌజన్యవకు ఇటీవల మైసూరు నగరంలో అసోసియేషన్ ఆఫ్ ఫార్మసూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా 25వ ఏపిటిఐసిఓఎన్–2022 సదస్సు నిర్వహించింది. ఇందులో ప్రొడక్షన్ ఆఫ్ ఎల్ తైరాసినేజ్ ఫ్రమ్ వేరియన్ట్స్ ఆఫ్ ట్రేప్‌టోమైనిస్ సెల్యులోస్ (పిడి 18 అండ్ పిడి 26) ప్రోసింగ్ సోర్సస్ ఫర్ పోటన్షియల్ బయో ఏక్టివ్ కాంపౌండ్స్ అనే అంశంపై సమర్పించిన పరివోధన పత్రానికి గాను ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థిని సౌజన్యను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యకమ్రంలో పరిశోధక పర్యవేక్షకులు ఆచార్య జి.గిరిజా శంకర్, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్ కె. ఈశ్వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టార్టర్ కార్యక్రమంలో పాల్గొంటున్న ఏయూ ఆచార్యులు



### అమెరికాలోని పర్డు యూనివర్సిటీలో నిర్వహణ

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు అమెరికాలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయం పర్డు యూనివర్సిటీని సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు వీరు పర్డు యూనివర్సిటీలో నిర్వహించే ఫైర్ స్టార్టర్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో పాటు ఫార్మశీ కళాశాల నుంచి ఆచార్య జి.గిరిజా శంకర్, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ నుంచి ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం నుంచి ఆచార్య పి.జానకీరామ్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ టి.వి రవి ఈశ్వరపులు పాల్గొంటారు. ఈ సందర్భంగా వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఏయూ సంయుక్తంగా కలసి పనిచేస్తోందన్నారు. ఇటువంటి అవకాశాలను ఆచార్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో దీనికి అనువైన ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసామన్నారు. విద్యార్థులను స్టార్టప్ ఇంక్యుబేషన్ దిశగా నడిపించడానికి ఈ ఫైర్ స్టార్టప్ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో పోషన్‌అభియాన్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** సమత కళాశాలలో పోషన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా పోషకాహార విలువలపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ పోషకాహార లోపము వలన చాలామంది వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్నారని, ఈ లోపాలను అధిగమించాలంటే ఆకుకూరలు కూరగాయలు సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ జి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చాలామంది విద్యార్థులకు రక్తహీనత ఉంటుందని ఈ యొక్క సమస్యను అధిగమించాలంటే బీట్రూట్, క్యారెట్, పళ్ళు వంటి ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు.

తరువాత న్యూట్రిషన్ విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ నజీద, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది న్యూట్రిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.





# నాడు - నేడులో హాస్టల్ అభివృద్ధి

## వినయ్ విహార్, అశోక్ వర్ధన్ హాస్టళ్ల మరమ్మతులు
## 381 గదులు, వెయ్యి మంది విద్యార్థులకు వసతి



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిధిలో హర్షవర్ధన, అశోక వర్ధన, వినయ్ విహార్, వివేక్ విన్యాస, శ్రీకృష్ణ దేవరాయ అనే బాయ్స్ హాస్టళ్లు ఉన్నాయి. ఈ హాస్టళ్లకు వెయ్యి మందికి సరిపడా వసతి సౌకర్యాలు కలిగి ఉన్నాయి. ఈ హాస్టళ్లో ఉన్న పూర్వ విద్యార్థులు ఏడాదిలో ఒక సారి వచ్చి వారు ఉన్నటువంటి గదులు చూసుకొని, విద్యార్థి స్థాయిలో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. అయితే పూర్వ విద్యార్థులు తాము ఉండే గదులు శిథిలావస్థకు చేరడంతో ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి విన్నవించారు. ఈ నేపథ్యంలో ఏయూ ఇంజినీరింగ్ అధికారి ఆర్. శంకరరావును పిలిచి, వినయ విహార, వివేక విన్యాస హాస్టళ్లలో నాడు - నేడు పథకం కింద మరమ్మతులు చేయడానికి ప్రతిపాదనలు చేయాలని సూచించారు. వెంటనే హాస్టళ్లు పరిశీలించి, మరమ్మతులు చేయడానికి ప్రతిపాదనలు చేసి, ఏయూ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తీర్మానించిన అనంతరం పనులు మొదలు పెట్టారు. భవనాల్లో శిథిలావస్థకు చేరిన గోడలు, ఫ్లోరింగ్, కిటికీలు, తలుపులు, ఎలక్ట్రికల్ పనులు, వాష్‌రూమ్‌లు, కాక నూతనంగా అదనపు వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ భవనాలు మరమ్మతులు చేయడం వలన మరో 20 సంవత్సరాల వరకూ చెక్కు చెదరకుండా ఉంటాయని ఇంజినీరింగ్ అధికారి ఆర్ శంకరరావు పేర్కొన్నారు. అలాగే ఈ భవనాలు మరమ్మతుల వలన భవనాలు విలువ కూడా భారీగా పెరింగిందన్నారు. ఈ సందర్భంగా సైన్స్ కళాశాలల చీఫ్ వార్డెన్ డాక్టర్ కె.రమేష్ బాబు మాట్లాడుతూ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి హాస్టల్ మరమ్మతులను నాడు - నేడు పథకంలో చేపట్టాలని సూచిం చారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాడు - నేడు పథకం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారని, 381 గదుల్లో వెయ్యి మంది విద్యార్థులకు వసతి చేకురుతుంది. ఈ పథకం వలన విద్యాసంస్థలకు ఎంతో మేలు జరుగు తుందని ఈ నేపథ్యం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కూడా ఈ పథకం ద్వారా పనులు చేపట్టామని చీఫ్ వార్డెన్ డాక్టర్ కె.రమేష్‌బాబు తెలిపారు.



### విద్యార్థులకు రుచికరమైన ఆహారం

విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు చీఫ్ వార్డెన్ డాక్టర్ కె.రమేష్‌బాబు తెలిపారు. వారంలో రెండు సార్లు చికెన్ కర్రీ, రెండు సార్లు ఎగ్ టమోటా, పొటాటో కర్రీ, కొకొనట్ రైస్, బటానీ సీజనల్ కర్రీ కూరలు మధ్యాహ్నం విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాత్రి భోజనం ప్రతి రోజు విజెటిబుల్ కూరలతో పాటు, పికిల్ అందజేస్తున్నామని తెలిపారు. ఉదయం పూట రోజుకు ఒక రకం అల్పాహారం అందజేస్తున్నామని, వీటితో పాటు ఉదయం పూట కాఫీ, పాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ హాస్టల్‌లో పర్యవేక్షణకు ప్రొఫెసర్ ఎన్. రామకృష్ణ(వివేక విన్యాస) వి.ఆనంద గజపతి రాజు (శ్రీకృష్ణ దేవారాయ), డాక్టర్ ఎం.రతన్‌రాజు(అశోక వర్ధన), డాక్టర్ వి.కిషోర్‌బాబు(వినయ విహార) హాస్టళ్లకు వార్డెన్‌లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.








మరిన్ని చిత్రాలు 6 పేజీలో












# వినయ్ విహార్, అశోక వర్ధన్ సైన్స్ వసతి గృహాలు రిపేర్లు



















# స్టార్టప్ రంగంలో కలసి పనిచేద్దాం



**ఏయూను సందర్శించిన ఇజ్రాయిల్ కాన్సుల్ ఫర్ ట్రేడ్ అండ్ ఎకనామిక్స్ జోసఫ్ అవరహం**

**జోసఫ్ అవరహంను సత్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** స్టార్టప్ రంగంలో కలసి పనిచేయడానికి తాము సిద్దంగా ఉన్నామని ఇజ్రాయిల్ కాన్సుల్ ఫర్ ట్రేడ్ అండ్ ఎకనామిక్స్ జోసఫ్ అవరహం అన్నారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో ఆయన మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వ్యవసాయ, నీటి నిర్వహణ రంగాలలో తాము అత్యాధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని వివరించారు. ఆసియా దేశాల నుంచి దిగుమతులు చేసుకోవడానికి తమ దేశం ఆసక్తి చూపుతోందని వివరించారు.

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ స్టార్టప్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఏయూలో అమెరికన్ కార్నర్, జపాన్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లు నెలకొల్పామన్నారు. అదేవిధంగా ఇజ్రాయిల్ కార్నర్‌ను నెలకొల్పాలని ఆహ్వానించారు. ఫిన్‌టెక్ రంగంలో కలసి పనిచేదామని స్వాగతించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ తరపున జోసఫ్ అవరహంను సత్కరించారు.





## ఎంఎస్ఎంఇ ఇన్నోవేటివ్ స్కీమ్

# 6 రోజుల శిక్షణ కార్యక్రమం

**ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**






ఎంఎస్ఎంఇ అధికారులు, ఇన్నోవేటివ్ స్కీమ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆరు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ ఇన్నోవేటివ్ స్కీమ్ లక్ష్యాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందుతున్న అధికారులను ప్రశంసించారు.

-ఏయూ న్యూస్,







# లక్ష్యం దిశగా నిబద్ధతతో పనిచేయండి

**● ఏయూలో ఘనంగా ఇంజనీర్స్‌డే వేడుకలు ● మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** లక్ష్యం దిశగా నిబద్ధతతో పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. గురువారం ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీర్స్ డే ని పురస్కరించుకుని నిర్వహించిన విద్యార్థుల సాంకేతిక సదస్సు ఏక్సెస్ 22ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆచార్యులు నిర్వహించే ప్రాజెక్టుల్లో విద్యార్థులను భాగం చేయాలన్నారు. తద్వారా వారికి ప్రత్యక్ష జ్ఞానం పొందే అవకాశం కలుగుతుందన్నారు. త్వరలో అన్ని విభాగాల విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ కోర్సులను భాగం చేస్తామన్నారు. ఇతరులను ప్రభావితం చేసే స్థాయికి యువతరం ఎదగాలన్నారు.



భవిష్యత్ తరాలు గుర్తించుకునే స్థాయికి ఎదగిన మోక్షగుండం విశ్వేస్వరయ్య వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విజయాన్ని తమ డిఎన్‌ఏగా మార్చుకోవాలన్నారు. భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ మంచి లక్షణాలను అలవరచుకోవాలన్నారు. అవకాశాల వేదికగా భారత్ నిలుస్తోందన్నారు. పర్యావరణ సంబంధ అంశాలపై పనిచేయాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యక్షజ్ఞానం ఎంతో అవసరమన్నారు. మీ ఆకాంక్షలను సాకారం చేసుకునే విధంగా కృషిచేయాలన్నారు. సదస్సు కన్వీనర్ ఐ.శివ పార్వతి, విభాగాధిపతి ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఇంజనీర్స్ కార్యాలయంలో.....

ఏయూ ఇంజనీర్స్ కార్యాలయంలో ఇంజనీర్స్ డేని పురస్కరించుకుని మోక్షగుండం విశ్వేస్వరయ్య విగ్రహానికి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు పాల్గొన్నారు.



ఏయూ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే వేడుకలు



ఇంజనీర్స్ డే సందర్భంగా ప్రసంగిస్తున్న వీసీ ప్రొఫెసర్ ప్రసాదరెడ్డి



ఇంజనీర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న వీసీ

వారం వారం
అనుబంధ కళాశాలల ప్రగతి

ఈ వారం
డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజి

# నాక్ ఏ గ్రేడింగ్‌లో డాక్టర్ ఎల్.బి. కాలేజి



## 7వేల మంది విద్యార్థులు... యూజీ, పీజీ కోర్సులు ఏపీలో నాన్ అటానమస్ కాలేజీలలో మూడేళ్లు వరుసగా టాప్ ర్యాంకింగ్ పొందిన విద్యా సంస్థ

విశాఖ నగరంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థులకు ఎంతో అందుబాటులో ఉంది. ఇక్కడ ఇంటర్, డిగ్రీ, పి.జి. ఇంజినీరింగ్‌లలో అడ్మిషన్ పొందేందుకు విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ఈ కళాశాల ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ వీసీ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఆధ్వర్యంలో 1973లో ది సొసైటీ ఫర్ కాలేజి ఎడ్యుకేషన్ పేరుతో ఏర్పాటు చేశారు. డాక్టర్ ఎల్‌బి కళాశాల అనేది లాభాపేక్ష లేని సంస్థ ఇక్కడ అన్ని వర్గాల విద్యార్థులు చదువుకొనేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. ఆంధ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉన్నతాధికారులుగాను, ఉపాధ్యాయులు గాను, సైంటిస్టులు గాను, ప్రజా ప్రతినిధులుగాను, వ్యాపార వేత్తలు గాను ప్రతిభ సాధించారు. కళాశాలలో బీఎస్సీ కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, మైక్రో బయాలజీ, బోటనీ, జువాలజీ, మేథమెటిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ అండ్ కంప్యూటర్, ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్, స్టేటస్టిక్స్ అండ్ కంప్యూటర్స్ తదితర కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్క కోర్సుకు 60 సీట్ల చొప్పున భర్తీ చేస్తారు. ఈ కోర్సు పూర్తి చేసిన తరువాత విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. అలాగే బి.ఎ, బి.బి.ఎం, బీకాం, బీసీఏ, బీటెక్ కోర్సులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లలో ఎంసెట్ ఆధారంగా అడ్మిషన్లు లభిస్తున్నాయి. అలాగే పీజీ కోర్సు, ఫుల్ టైమ్, అనాలిటకల్ కెమెస్ట్రీ, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, మైక్రోబయాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఇంగ్లీషు, మేథమెటిక్స్ స్పెషలైజేషన్ కోర్సులు, ఏయూ సెట్ (పీజీ సెట్) ఆధారంగా అడ్మిషన్లు కల్పిస్తున్నారు. అలాగే స్పెషలైజేషన్‌లో ఫైనాన్స్ మార్కెటింగ్, ఎంబీఏ కోర్సులకు ఏపీ ఐసెట్ ద్వారా అడ్మిషన్లు కల్పిస్తున్నారు. అలాగే ఎం.హెచ్.ఆర్.ఎం ఏయూ ఆసెట్ ద్వారా అడ్మిషన్లు కల్పిస్తున్నారు. కోర్సులలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు యూజీలో పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ తో పాటు, వసతి గృహాలకు ఉపకార వేతనం, ప్రభుత్వం అందజేస్తుంది. కళాశాలలో అధునాతనమైన ప్రయోగశాల సౌకర్యంతో పాటు, గ్రంథాలయం, క్రీడా మైదానం, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, నేవీ శిక్షణ కూడా విద్యార్థులకు అందిస్తున్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కూడా అందించడం జరుగుతుంది. విద్యార్థుల బోధనకు ప్రతిభ గల అధ్యాపకులు, క్వాలిఫైడ్స్‌ను నియమించి, పాఠ్యాంశ బోధన చేయడం జరుగుతుంది.





హైకోర్టు జడ్జి, సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్‌ని సత్కరిస్తున్న కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ జి. మధుకుమార్

### డాక్టర్ ఎల్.బి. హౌస్, ఎస్ఐడిఎఆర్

సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్‌మెంట్ రీసర్చ్‌ను ప్రారంభిం చిన కళాశాల అధ్యక్షుడిగా ఆర్‌జి. యుకెటి ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.సి రెడ్డి వ్యవహరిస్తున్నారు. పరిశోధన యొక్క నాణ్యత తెలియజేసే విధం గా ప్రోత్సాహం కల్పిస్తున్నారు. అలాగే ఇక్కడ ఇగ్నో అధ్యయన కేంద్రంద్వారా కోర్సులు, అందిం చడంతో పాటు, పరీక్షలు నిర్వహిస్తారు.



ఇంటర్‌నేషనల్ సెల్ఫ్ కేర్ డే కార్యక్రమం నిర్వహణ

### ప్రముఖుల అతిథి ఉపన్యాసాలు

డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను నిపుణులను తీసుకు వచ్చి వివిధ రంగాల్లో ప్రతిభ తెలియజేసే విధంగా విద్యార్థులకు అతిథి ఉపన్యాసాలు కల్పిస్తున్నారు. ఈ అవగాహనతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొనేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇటీవల సివిల్ సర్వీస్ ఔత్సాహికులకోసం సిట్టింగ్ హైకోర్టు న్యాయ మూర్తి మానవేంధ్ర నాథ్ రాయ్, ఐపిఎస్ అధికారి జి.ఎస్.పి రాజు, ఉపన్యాసాలు అందించారు. ఏడాదిలో వచ్చే వివిధ జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వ హించి, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.




మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అసిస్టెంట్ డీన్ రాధాదేవి

### సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం

ప్రపంచ పర్యవరణ దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, డ్రగ్స్ ఎవేర్‌నెస్, అక్షరాస్యత దినోత్స వం, వరల్డ్ హెల్త్ డే, తదితర కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, క్రీడలులో జాతీయ అవార్డులు అందుకున్నారు. 5 ఎన్‌సీసీ వింగ్‌లు, ఎఐఆర్ ఎస్క్యూఎన్ ఎన్‌సీసీ యూనిట్లు ఏర్పాటు చేసిన విశాఖపట్నంలో ఏకైక కళాశాలగా గుర్తింపు పొందింది. తరువాయి 9 లో



బుక్ క్లబ్ ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. దీపక్ చౌందరి



క్రికెట్ క్రీడాకారులను అభినందించిన కరెస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్



కళశాల ఎన్‌సిసి యూనిట్ అక్షర విన్యాసం




ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

8 వ పేజీ తరువాయి












## అకడమిక్ ఐస్ బ్రేకర్స్

విద్యావేత్తలతో పాటు, కళాశాల కూడా సాంస్కృతిక పోటీలు, వినోదాత్మక కార్యక్రమాలు మరియు పండుగల వేడుకలు క్యాంపస్‌ను ఒక పండుగ వాతావరణం కోసం ఏకం చేస్తుంది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే రాష్ట్రాల వారీగా యూత్ ఫెస్టివల్‌కు కళాశాల ఎల్లప్పుడూ మైదానం. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు మరియు సిబ్బంది 75 మీటర్ల పొడవైన జెండాను ఎత్తారు, 800 మంది విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అకడమిక్ టాపర్‌లలో గెలుపొందినందుకు మరియు పాల్గొన్నందుకు ధృవపత్రాలు మరియు పతకాలు అందజేశారు. క్యాంపస్‌లో 2000 మంది విద్యార్థుల హాజరుతో ఘనంగా జరుపుకున్నారు. కళాశాల క్లబ్‌ల కార్యకలాపాలు విద్యార్థులను వారి నైపుణ్యాలలో ప్రోత్సహిస్తాయి మరియు శక్తినిస్తాయి మరియు పర్యావరణ పరిరక్షణ, వ్యవస్థాపకత, శారీరక మరియు మానసిక క్షేమం మరియు జీవన నైపుణ్యాల కోసం ఆలోచనలను ప్రారంభిస్తాయి. ట్రెక్కింగ్ మరియు గ్రీన్ క్లబ్‌లు అలాంటివి. మన స్వభావాన్ని సంరక్షించే మరియు రక్షించే బాధ్యతను వారు సూచిస్తారు. బి.ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి. సాయి సంపత్ ఇటీవల విశాఖపట్నం నుండి లడఖ్, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 11,600 కి.మీ.లు ప్రయాణించి 55 రోజుల్లో విశాఖపట్నం వరకు 'నేల సంరక్షణ' నినాదంతో సాహసం చేశాడు. అంతకుముందు "ప్లాస్టిక్‌కు నో చెప్పండి" అనే నినాదంతో వైజాగ్ నుండి కన్యాకుమారి వరకు 1800 కి.మీ సోలో సైకిల్ యాత్ర చేపట్టారు.

## పూర్వ విద్యార్థులు

డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల వివిధ రంగాలలో తమదైన ముద్ర వేసిన విశిష్ట పురుషులు మరియు స్త్రీలకు ఎంతోమందికి ఆల్మా మేటర్‌గా ఉండటం విశేషం. వీరిలో న్యాయవాదులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు, చలనచిత్ర నటులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు మొదలైనవారు ఉన్నారు. ఉదాహరణకు మా కళాశాలలో విశిష్ట పూర్వ విద్యార్థులు మిస్టర్ జస్టిస్ డీవీఏపీ హైకోర్టు సోమయాజులు, క్రికెటర్ వై. వేణుగోపాలరావు, ఫుట్‌బాల్ ప్లేయర్ చిమా ఎఫ్రాయిమ్ ఒకోరీ, రాజకీయ నాయకుడు దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్, నగర, ప్రస్తుత మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మరియు దక్షిణ భారత నటులు శుభలేఖ సుధాకర్, గౌతమి తాడిమళ్ల.

మా సొసైటీ సభ్యులు 1973 సంవత్సరంలో వెలిగించిన శ్రేష్ఠతను సాధించడానికి కృషి చేసే సాగాను ఎటువంటి రాజీ లేకుండా మరియు ఎప్పుడూ డై యాటిట్యూడ్ చెప్పకుండా అక్షరం మరియు స్ఫూర్తితో కొనసాగిస్తున్నారు.

## కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి పరిశోధన మార్గదర్శకాలు

క్యాంపస్‌లోని 10 మందికి పైగా అధ్యాపకులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని పండితులను పర్యవేక్షిస్తారు. 2021 - 2022 సంవత్సరంలో, ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి పరిశోధన మార్గదర్శకులుగా కింది అధ్యాపకులను ప్రదానం చేసింది.















ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దీపక్ చౌదరి













ఆంధ్ర విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాల కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీలు పలురికి గైడ్ షిప్ మంజూరు చేయడం పట్ల డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ప్రిన్సిపాల్ దీపక్ చౌదరి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అభినందనలు తెలిపారు. గైడ్ షిప్ మంజూరైన వారు వరుసగా ఇ.ఇ.ఇ. హెఓడి డాక్టర్ ఆనంద్, సీఎస్ఇ హెచ్ఓడి డాక్టర్ డి. మాధవి, సీఎస్సి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎ. వర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మేథమెటిక్స్, డాక్టర్ బి. పార్థశారథి, బేసిక్ సైన్స్ అండ్ హుమనిటీస్ హెచ్ఓడి డాక్టర్ వి.రాధాదేవి, అసిసెటంట్ ప్రొఫెసర్ సి.ఎస్‌డి. జి. వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.



ఆంధ్రా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ తొలి మహిళా అధ్యక్షురాలిగా ఎంపికైన డాక్టర్ కె.పల్లవిని, ఇతర పాలక వర్గ సభ్యులను రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తన ఛాంబర్‌లో అభినందించారు.



### ఏయూ ఎంప్లాయిస్ కో- ఆపరేటివ్ సొసైటీ తొలి మహిళా అధ్యక్షురాలు

## డాక్టర్ ఎ.పల్లవికి అభినందనల వెల్లువ







## ఉత్సాహంగా ... ఉల్లాసంగా..!

# డెకథ్లాన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రా యూనివర్సిటీ బాస్కెట్ బాల్ కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 16 నుండి నిర్వహించి డెకథ్లాన్ వైజాగ్ క్రీడా పోటీలను సెప్టెంబర్ 16న ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయని, ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. అనంతరం ఆయన క్రికెట్, ఫుట్‌బాల్, గోల్ఫ్, ఆర్చరీ, బాస్కెట్ బాల్ క్రీడలను ఆడ యువతను ఉత్సాహపరిచారు. వ్యాయావ విద్యా విభాగం హెడ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.పల్లవి కూడా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థులతో పాటు డెకథ్లాన్ సంస్థ కోచ్‌లు కె. కళ్యాణ్, సాగర్, ప్రవీణ్, చేతన్, జయశర్మ, వ్యాయామ విద్యా విభాగం పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.







Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422